ఓటర్లకు 27న ప్రత్యేక సెలవు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 27న జరగనున్న ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రులు ఎంఎల్‌సి పోలింగ్ రోజున ఓటు వేయడానికి వీలుగా ఓటు హక్కు ఉన్న వారికి గురువారం స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను భారత ఎన్నికల సంఘం ప్రకటించిందని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా 27న ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలకు, ఏర్పాట్ల నిమిత్తం ముందు రోజు 26వ తేదీ బుధవారం కూడా స్థానిక సెలవుగా ప్రకటించడం జరిగిందని ఆయన తెలిపారు. కావున పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్న స్కూల్స్ నిర్వాహకులు గమనించాలని ఆయన సూచించారు.

ముగిసిన ప్రచారం

- 27న గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి పోలింగ్
- ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం
- ప్రలోభాలకు తెర లేపిన కూటమి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పట్టబద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగిసింది. చివరి రోజున అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థుల తరుపున టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ప్రచారం చేయగా పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులు తరుపున ప్రజా సంఘాల నాయకులు, ఆయన అభిమానులు స్వచ్చందంగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ నెల 27న పోలింగ్ జరగనుంది. రెండు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనూ అధికార యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈ ఎంఎల్‌సి స్థానానికికి పిడిఎఫ్ అభ్యర్థి దిట్ల వీరరాఘవులు, కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌తో పాటూ మొత్తంగా 35 మంది బరిలో ఉన్నారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో మద్యం షాపులు మూతబడ్డాయి.

పిడిఎఫ్, కూటమి మధ్యే ప్రధాన పోటీ..?

35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా పిడిఎఫ్, కూటమి మధ్యనే పోటీ ఉన్నట్టు అందరూ భావిస్తున్నారు. పిడిఎఫ్‌కు ఆది నుంచి గట్టి పునాది ఉంది. అంతే కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లతో పాటూ పలు ప్రజాసంఘాలు ఆయనకు మద్దతుగా ఉన్నాయి. అంతేకాకుండా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలు, వారి నిబద్ధతకు ప్రజల్లో మంచి పేరు ఉందే. ఇదే వారిని గెలుపుబాటలో నడిపిస్తుందని అందరూ ఆశిస్తున్నారు. మరో పక్క కూటమి అభ్యర్థి ఎలాగైనా గెలవాలని చూస్తున్నారు. అధికార పార్టీ కావడంతో యంత్రాంగం మద్దతుతోనే ప్రచారం నిర్వహించారు. పిఠాపురంలో ఏకంగా కమిషనర్ స్వయంగా ప్రచారంలో పాల్గొనడంపైనా పలు విమర్శలు వినిపించాయి. నామినేషన్ నుంచి ఇప్పటి వరకూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నా ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంపైనా పలు విమర్శలు వినిపిస్తున్నాయి. మరో వైపు మాజీ ఎంపీ హర్షకుమార్ కుమారుడు బరిలో ఉన్నాడు. కొన్ని ఓట్లను చీలుస్తారని భావిస్తున్నా, ఇది పెద్దగా ప్రభావం చూపదనే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

పురుష ఓటర్లే అధికం...

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఓటర్లలో పురుష ఓటర్లే అధికంగా ఉన్నారు. మొత్తంగా 3,14,984 మంది పట్టభద్రుల ఓటర్లున్నారు. ఇందులో 1,83,347 మంది పురుష ఓటర్లు, 1,31,618 మంది మహిళా ఓటర్లు, 19 మంది ఇతర ఓటర్లున్నారు.

ఈనెల 27న పోలింగ్ జరగనుంది. ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో 113 మండలాల్లో పోలింగ్ జరగనుంది. దీని కోసం 440 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామగ్రిని ఆయా రెవెన్యూ డివిజనల్ కేంద్రాలకు ఇప్పటికే తరలించారు. వాటిని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. బుధవారం ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద వీటిని అందజేయనున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నలుగురు సిబ్బంది, ఒక సూక్ష్మ పరిశీలకులు, ఒక వీడియో గ్రాఫర్‌ను నియమించారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఇవే....

తూర్పుగోదావరి జిల్లా : రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల

కాకినాడ జిల్లా : కాకినాడ ఎంసి.లారిన్ హైస్కూల్, పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా : అమలాపురం అగ్రహారంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, రామచంద్రాపురంలోని విఎస్‌ఎం ఇంజినీరింగ్ కళాశాల, కొత్తపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల

ఎఎస్ఆర్ జిల్లా : రంపచోడవరం సబ్ కలెక్టర్ ఆఫీసు, చింతూరు సబ్ కలెక్టర్ కార్యాలయం

పశ్చిమగోదావరి జిల్లా : భీమవరం, నర్సాపురం, తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ కార్యాలయాలు

ఏలూరు జిల్లా : ఏలూరు కలెక్టరేట్ సమీపంలోని గిరిజన భవన్, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కార్యాలయం

ప్రలోభాల వల

ప్రచారానికి తెరపడటంతో అధికార పార్టీ ప్రలోభాలకు తెరలేపింది. ఇప్పటికే టిడిపి నాయకులు ఆయా పట్టభద్రుల ఓటర్లకు ఫోన్లు చేసి ప్రలోభపెడుతున్నారు. రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం, కడియం ప్రాంతాల్లో ఈ పరిస్థితి కనిపించింది. దీనిపై పిడిఎఫ్ అభ్యర్థి అనుచరులు ఎలక్షన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. భారీగా ప్రలోభపెట్టేందుకు అధికార పార్టీ నాయకులు ఇప్పటికే అన్ని సరంజామా సిద్ధం చేసుకున్నట్టు సమాచారం.

డివి రాఘవులుకు మద్దతుగా ప్రయివేటు ఉపాధ్యాయు ఓట్లను అభ్యర్థిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ నుంచి పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న డివి.రాఘవులు విజయం కోసం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్, విప్పర్తి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ పెట్ల సూర్యనారాయణ రాజు, విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, తదితరులు పట్టభద్రుల ఓటర్లను కలుసుకుని డివి.రాఘవులుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, అధ్యాపకులు, కార్మికులు, పట్టబద్రుల సమస్యలపై శాసనమండలిలో గొంతెత్తడానికి పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు ద్వారానే సాధ్యమని అన్నారు. ఉపాధ్యాయునిగా, జెఎసి నాయకునిగా 35 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై జరిగిన పోరాటాల్లో సేవలందించిన దిడ్ల వీర రాఘవులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో చల్లా సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

వేసవిని దృష్టిలో పెట్టుకుని పట్టణ పరిధిలో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, కౌన్సిలర్లు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఛైర్‌పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణానికి గోదావరి నుంచి నీటిని సరఫరా చేసే సామర్లకోట సాంబమూర్తి రిజర్వాయర్ వద్ద 11 మోటార్లు ఉండగా ప్రస్తుతం 3 మాత్రమే పని చేస్తున్నాయన్నారు. దీనివల్ల పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరా జరగటం లేదన్నారు. జనరేటర్ చెడిపోయి సంవత్సరం గడిచినా ఈనాటికీ మరమ్మ తులు చేపట్టలేదన్నారు. పెద్దాపురం ఘాటీ వద్ద ఉన్న బూస్టర్‌లో 2, కొండయ్య పేట ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద 2 మోటార్లు ఉండగా ఒక్కొక్కటి మాత్రమే పని చేస్తున్నాయన్నారు. వేసవి ప్రవేశించినా అధికారుల్లో చలనం లేకుండా పోతుందన్నారు. కౌన్సిలర్ పప్పల దుర్గారావు మాట్లాడుతూ దోమల మందు పిచికారి చేసేందుకు ఒక్క కార్మికుడు మాత్రమే ఉన్నారని, దీనివల్ల పట్టణంలో దోమల బెడద తీవ్రంగా ఉంద న్నారు. కౌన్సిలర్ త్సలికి సత్య భాస్కరరావు, పెంట కోట సత్తిబాబు మాట్లాడుతూ సంత మార్కెట్‌లో వ్యాపారుల ఆక్రమణల వల్ల ట్రాఫిక్ సమస్య ఎదు రౌతుందని అన్నారు కౌన్సిలర్ కడియాల కనకదుర్గ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ కాలనీలో రోజుల తరబడి చెత్తను తరలించడం లేదన్నారు. కాలనీలో తీవ్ర పారిశుద్ధ్య సమస్య నెలకొందన్నారు. ఈ సమావేశం లో మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి, అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి అంశంపై మాట్లాడుతున్న కౌన్సిలర్ రాజశేఖర్

జిజిహెచ్‌లో పలు విభాగాల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ

జిజిహెచ్‌లోని పలు విభాగాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారి మంగళవారం పరిశీలించారు. ఆసుపత్రిలో అమలు చేస్తున్న సేవలను ఏ మేరకు రోగులకు ఉపయోగపడుతున్నాయని రోగులను కలుసుకుని ఆరా తీశారు. రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది ప్రవర్తన తీరు, మందుల నంపిణీ, సేవలకు ఎవరైనా లచ్చాలు అడుగుతున్నారా? అనే అంశాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. రోగుల నుంచి సానుకూలంగా సమాధానంగా రావడంతో ఆమె ఆసుపత్రిలో అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్రీనివాసన్, డాక్టర్ పి.విఠల్, గైనిక్ హెచ్ఒడి అనురాగమయి, నర్సింగ్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

ఇవిఎంల భద్రతకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

ఇవిఎం, వివిపాట్స్ భద్రతకు తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద ఉన్న ఇవిఎం గోదామును ఆయన పరిశీలించారు. ఇవిఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను అధికా రులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఇవిఎం, వివిపాట్స్ భద్రతకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతీ నెలా ఇవిఎం, వివి ప్యాట్స్ గోదామును తనిఖీలు చేయడం జరుగుతుం దన్నారు. గోదాము వద్ద భద్రతపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఈ పరిశీలనలో అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి ఎం.జగన్నాథం పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద విద్యా సంస్థల వార్షికోత్సవం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక స్వామి వివేకానంద విద్యా సంస్థల 17వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. విద్యా సంస్థల అధినేత ఒమ్మి రఘురామ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.చెన్నారావు, జడ్‌పిటిసి ఒమ్మి బిందుమాధవి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నారావు మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లలు సెల్ ఫోన్‌కి బానిసలు అయ్యారని, మారుతున్న టెక్నాలజీ అందరికీ అవసరమే అని కానీ టెక్నాలజీకి మనం బానిసలు కాకూడదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలు సెల్ ఫోన్ చదువుకే వాడుతున్నారా లేదా తప్పుడు మార్గాలకు వాడుతున్నారా పరిశీలిం చాలన్నారు. రఘురామ్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందించడానికి తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తు న్నామని తెలిపారు. ఈ వేడుకలో విద్యార్థులు దేశభక్తి, వెస్టన్, ఫోక్, స్కిట్స్ తదితర పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించారు. పిల్లలు పలు మోడల్స్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న చెన్నారావు, బిందుమాదవి

గుండాపు చిట్టియ్యకు నివాళి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఉపాధ్యాయ సంఘం ఉద్యమ నేత గుండాపు చిట్టియ్యకు ఘనంగా నివాళు లర్పించారు. మంగళవారం రూరల్ మండలం తూరంగిలో జరిగిన చిట్టియ్య వర్ధంతి కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు జోగా అప్పారావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జోగా అప్పారావు మాట్లాడుతూ కాకినాడ నగరంలో యుటిఎఫ్ నిర్మాణానికి ఆయన విశేషమైన కృషి చేశారని కొనియాడారు. సిపిఎం నాయకులు సిహెచ్.అజయ్‌కుమార్, కె.వీరబాబు మాట్లాడారు. చిట్టియ్యతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. జీవితం చివరి వరకు ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుండాపు స్వర్ణలత, దాసరి సత్తిబాబు, గుండాపు స్వర్ణలక్ష్మి, బి.లిఖిత్, మణికంఠ, విష్ణు, రమేష్, కె.మహేష్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

రాఘవులు గెలుపు అత్యంత అవసరం

ప్రజాశక్తితో ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి

శాసన మండలిలో పిడిఎఫ్ ప్రాతినిధ్యం పెంచేందుకు మద్దతివ్వండి

ప్రజాశక్తి - భీమవరం

కేంద్రంలో పెద్దల సభగా ఉన్న రాజ్యసభ, రాష్ట్రంలో శాసనమండలిని రాజ్యాంగం ఏర్పాటు చేసింది. అయితే ఇక్కడ డబ్బున్నవాళ్లు, పెత్తందారులు, కార్పొరేట్ శక్తులు రాజ్యమేలు తున్నాయి. సామాజిక అవసరాలకు అవసరమైన చట్టాలు కాకుండా డబ్బున్న వాళ్లకు అనుకూలంగా చట్టాలు రూపొందించుకుంటాయనే ఉద్దేశంతో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ శాసనమండలిలో కూడా మేధావి వర్గం ఉండాలని ఐదు ఉపాధ్యాయ ఎంఎల్‌సి, మరో ఐదు గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సిలను ఎన్నుకునేందుకు అవకాశం కల్పించారు. అయితే ఈ పది స్థానాల్లో ఏడు స్థానాలు రాజకీయ కార్పొరేట్లు కైవసం చేసుకున్నారు. పిడిఎఫ్ ఉంటే ప్రజా సమస్యలు, సామాజిక సమస్యలతోపాటు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే గొంతుకగా నిలుస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్, ఉత్తరాంధ్ర టీచర్ ఎంఎల్‌సి ఎన్నికలతోపాటు ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యు యేట్ ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇది ఎన్నికల్లో పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న వారికి రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నాను. 2007 నుంచి ఇప్పటివరకూ పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ప్రజాస్వామ్య విలువలు కలిగి నీతినిజాయతీగా పనిచేస్తారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా శాసనమండలిలో గొంతెత్తడంతో పాటు ప్రజా ఉద్యమాలకు ప్రత్యక్షంగా బాసటగా నిలుస్తారు. ఈ నేపథ్యంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతో ఉంది. రాజకీయాలకు అతీతంగా సమాజం మొత్తం గురించి ముఖ్యంగా విద్య, ఉపాధి రంగం గురించి స్వతం త్రంగా ఆలోచించగలిగి ప్రభుత్వానికి సూచనలు చేయగలిగే వ్యక్తిని గ్రాడ్యుయేట్లు అందరూ కలిసి ఎన్నుకోవాల్సి ఉంది. స్వతంత్ర మేధావులు అవసరం. అందువల్ల మేధావి వర్గానికి చెందిన గ్రాడ్యుయేట్లు మేధావి, ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మిక ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన అనుభవజ్ఞుడు, నిజాయతీపరుడు, నిర్భయుడు అయిన దిడ్ల వీర రాఘవులుకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.

ఉద్యమాలే రాఘవులుకు ఊపిరి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరం మండలం టేకి గ్రామానికి చెందిన దిడ్ల వీర రాఘవులు (డివి.రాఘవులు) ఉద్యమాలే ఊపిరిగా జీవించారు. 40 ఏళ్ల పాటు ఉపాధ్యా యునిగా పనిచేశారు. 10 ఏళ్లపాటు యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా, 12 ఏళ్లు జిల్లా కార్యదర్శిగా, ఐదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. మరో రెండేళ్లు రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా, రెండేళ్ల పాటు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 2018 నుంచి ప్రస్తుతం వరకూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జెఎసి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 40 ఏళ్ల ఉద్యోగ జీవితంలో 35 ఏళ్లు యుటిఎఫ్ ఉపా ధ్యాయ సంఘంలో వివిధ బాధ్యతల్లో పనిచేశారు. యుటిఎఫ్ చేపట్టిన ప్రతి పోరాటంలో భాగస్వామిగా ఉన్నారు. ఐక్య ఉద్యమాలకు నాయకత్వం వహించి అందరిలో ఒకడిగా మెలుగుతూ ముందుకు సాగుతున్నారు.

కూటమి ప్రభుత్వ వ్యతిరేక పవనాలే పిడిఎఫ్ గెలుపునకు పునాది

కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో అటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగుల్లో కూడా కూటమి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ఉంది. దీంతో పిడిఎఫ్ అభ్యర్థి రాఘవులుకు ఓటర్లు మద్దతు లభిస్తోంది. ధన బలంతో గెలిచిన వాళ్లు వారి ఆస్తులు, సంస్థల పెంపుకోసమే పనిచేశారు తప్ప హక్కులు, సమస్యల కోసం పనిచేసిన వారు ఒక్క పిడిఎఫ్ తప్ప ఎవరూ లేరు. 2007 నుంచి సుమారు 18 ఏళ్ల పాటు పిడిఎఫ్ తరపున పోటీ చేసి గెలిచి ప్రజా సమస్యలపై పోరాడారు. అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మిల్స్, వాలంటీర్లు, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యా యులు, కార్మికులు, కర్షకులు, రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల సమస్యలపై ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొన్నారు.

పోలింగ్‌కు యంత్రాంగం సిద్ధం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈ నెల 27న జరిగే తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మండలంలో అధికారులు సమాయాత్తం అయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 885 మంది ఓటర్లు, పటవల పంచాయతీలోని బూత్‌లో 917 మంది ఓటర్లు, సుంకరపాలెం పంచాయతీలో ఏర్పాటు చేసిన బూత్‌లో 712 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల సిబ్బంది 26 వ తేదీ రాత్రికే పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని తహశీల్దార్ పి.త్రినాధరావు తెలిపారు.

కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

నియోజకవర్గంలో భూ కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొమరగిరి గ్రామంలో కబ్జాలకు గురియైన ప్రభుత్వ భూమిని సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరగిరి గ్రామంలో 71 ఎకరాల భూమిని గత ప్రభుత్వం ప్రజాధనంతో కొనుగోలు చేసిందని, అందులో 31 ఎకరాల్లో లే అవుట్‌ను వేసిందన్నారు. అయితే ప్రస్తుతం ఆ భూమిని కొందరు వ్యక్తులు 41 ఎకరాలను ఆక్రమించి వివిధ రకాల పంటను సాగు చేస్తున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు అవసరమైన ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆ భూమిని తామే స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బాడకొండ, నాయకులు తోకల ప్రసాద్, రామకృష్ణ, కేశవరం అప్పలరాజు, కె.గోవింద్, జె.అప్పన్న, శాంతి, సత్యవతి పాల్గొన్నారు.

ఘనంగా భీమేశ్వరుని కల్యాణం

ప్రజాశక్తి - సామర్లకోట

భీ వే ం శ్వ రా ల య ం ల ో భీమేశ్వర స్వామి బాలా త్రిపుర సుందరి అమ్మవార్ల దివ్య కల్యాణ మహోత్సవం సోమవారం రాత్రి కనుల పండుగగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బల్ల నీలకంఠం, చీఫ్ ఫెస్టివల్ అధికారి టి.సూర్యనారాయణ పర్యవేక్షణలో ఈ వేడుక జరిగింది. ఈ వేడుకలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, పెద్దఎత్తున యాత్రికులు పాల్గొన్నారు. అన్నవరం దేవస్థానం తరపున ఇఒ సుబ్బారావు దంపతులు స్వామి, అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. గంజి బూరిబాబు కుటుంబం ముత్యాల తలంబ్రాలను అందజేశారు. పూజల అనంతరం భక్తులకు ప్రత్యేక ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కళ్యాణ పూజల్లో ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు కంటే జగదీష్ మోహన్, టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, నిమ్మకాయల కిరణ్, వల్లూరి దొరబాబు పాల్గొన్నారు.

కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న పండితులు

కార్టూ'నిజం'



విద్యార్థులతో కళాశాల ఛైర్మన్ అనుబాబు, కరస్పాండెంట్ అనురాధ

'చార్టర్' క్లబ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు గ్రామంలో ఆదర్శ్ ఇంజినీరింగ్ కళాశాలలో చార్టర్ బాక్సెస్ క్లబ్ ఆవిష్కరణ కార్యక్రమం కళాశాల ఛైర్మన్ బుర్రా అనుబాబు, కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ బుర్రా అనురాధ చేతులు మీదుగా మంగళవారం నిర్వహించారు. విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యతను వెలికితీసేందుకు చార్టర్ బోక్సెస్ క్లబ్ ఉపయోగపడుతుందని క్లబ్ కన్వీనర్ శ్రీమంతుల రవికిరణ్ తెలిపారు. కళాశాల ఛైర్మన్ బుర్రా అనుబాబు మాట్లాడుతూ విద్యార్థులంతా చార్టర్ బోక్సెస్ క్లబ్‌లో చేరి వారిలో ఉన్న నైపుణ్యాన్ని మరింతగా పెంపొందించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అఖిలేష్, బీటెక్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు, డిప్లొమా ప్రిన్సిపల్ డాక్టర్ వైవిఎన్.రాజశేఖర్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థి రాఘవులును గెలిపించండి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లే పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి డివి.రాఘవులును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు మంగళవారం ఓ ప్రకటనలో అన్నారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిలు అవినీతికి తావు లేకుండా అధికార, ప్రతిపక్ష పార్టీలకు కొమ్ము కాయకుండా ప్రజా పక్షం వహిస్తున్నారని అన్నారు. నిరుద్యోగ భృతి లేకుండా, డిఎస్‌సిని వాయిదాలు వేస్తూ, ఎపిపిఎస్‌సి పరీక్షల నిర్వాహణ అయోమయంగా ఉన్న తరుణంలో వారి కోసం నిరంతరం పోరాడే పిడిఎఫ్ నాయకత్వాన్ని పట్టభద్రులంతా బలపర్చాలని అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్న డి.వి రాఘవులు, కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్న కెఎస్.లక్ష్మణరావు, ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్న కె.విజయ గౌరీలకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆయన కోరారు.

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని మర్రివీడు గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండ ల పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్.వరలక్ష్మి ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పశువులకు పరీక్షలు నిర్వహించారు. గాలి కుంటి వ్యాధి నివా రణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు ప్రభుత్వ సబ్సిడీతో కూడిన పశు బీమా చేయించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సహాయ సంచాలకులు డాక్టర్ డిఎన్‌ఎస్.మంజుష, డాక్టర్ చిక్కం బాలచంద్ర యోగేశ్వర్, జివివి.సత్య నారాయణ, ఎ.లలిత, సహాయకులు పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంఇఒ

పదో తరగతి తొలి మెట్టు

ప్రజాశక్తి - అన్నవరం

విద్యార్థికి 10వ తరగతి చదువులో తొలి మెట్టు వంటిదని ఎంఇఒ ఎస్‌వి.రమణ అన్నారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ), ఐక్య ఉపాధ్యాయు ఫెడరేషన్(యుటిఎఫ్) ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించిన 10వ తరగతి పరీక్షల్లో పాఠశాల, మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ సభ ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షురాలు లలిత అధ్యక్షతన దేవస్థానం హైస్కూల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో మేధస్సు వెలికి తీయడం కోసం ఎస్‌ఎఫ్‌ఐ పరీక్ష ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్యార్థి జీవితంలో 10వ తరగతి తొలిమెట్టు లాంటిదని అన్నారు. పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సీతారాం మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ - యుటిఎఫ్ నిర్వహిస్తున్న పరీక్ష విద్యార్థులకు ఉపయోగకరంగా ఉందన్నారు.ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు గత 14 ఏళ్ల నుంచి ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన తేజస్వీ, ద్వితీయ స్థానంలో నిలిచిన రోహిత, తృతీయ స్థానంలో నిలిచిన కామరాజు, వివిధ స్కూల్స్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన జీవితం దేవి, నాగమణి, శ్రీలక్ష్మి, సౌజన్య, సింధుశ్రీ, సత్యమణి సూరజ్‌లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకురాలు లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రయోగాలు చేస్తున్న విద్యార్థినులు

ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎసిటి సైన్స్ సెంటర్లో మంగళవారం స్థానిక రాజీవ్ కాలనీ మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ 8 వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్ర పాఠ్యాంశాల ప్రయోగాలపై అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో భౌతిక శాస్త్రంలో కాంతి పాఠ్యాంశానికి సంబంధించి కాంతి కిరణాల ఏర్పాటు, పరావర్తన నియమాలు, రెండు సమతల దర్పణాలను వివిధ కోణాల్లో ఉంచినప్పుడు ఏర్పడే ప్రతిబింబాల సంఖ్య, నీడ కళ వంటి ప్రయోగాలు విద్యార్థులతో చేయించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

28న కౌన్సిల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి - పిఠాపురం

ఈనెల 28వ తేదీ శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బజారులో మహిళా సమాఖ్య సభ్యులు

మెప్మా బజారుకు విశేష స్పందన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మున్సిపల్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన మెప్మా బజారుకు విశేష స్పందన లభించింది. ఈ బజారులో పట్టణ పరిధిలోని డ్వాక్రా గ్రూపుల సభ్యులు స్వయంగా తయారుచేసిన వస్తువులు, తిను బండారాలు, పచ్చళ్ళు, వస్త్రాలు వంటివి ఏర్పాటు చేశారు. వీటిని కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం భ్రమరాంబ, సిఒలు శ్రీదేవి, ఉమా పార్వతి, టిఎల్ఎఫ్ఆర్ పి.సత్యవాణి, ఆర్‌పిలు పాల్గొన్నారు.

గుడ్లు, చికెన్ పంపిణీ

ప్రజాశక్తి - జగ్గంపేట

బర్డ్ ఫ్లూ వ్యాధిపై ప్రజల్లో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు వెంకాబ్ కంపెనీ ఆధ్వర్యంలో ఉచితంగా కోడి మాంసం, కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంపెనీ మేనేజర్ మాట్లాడుతూ 70 డిగ్రీల వేడిలో మాంసాన్ని ఉడికిస్తే వైరస్ నశిస్తుందన్నారు. ప్రజల్లో భయం పోగొట్టేలా అవగాహన కల్పించేందుకు గుడ్లు, చికెన్ పంపిణీ చేస్తున్నామన్నారు.

విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వాలుతిమ్మాపురం రహదారిలోని టిడ్కో కాలనీలో విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు మంగళవారం విద్యుత్ ఎఇ సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన విద్యుత్తు లైన్లలో వైర్లు ఒకదానికొకటి అతుక్కుపోవటంతో ఇళ్లల్లో విద్యుత్ వైర్లు కాలిపోవడం, మంటలు రావడంతో భయాందోళనలు చెందుతున్నామన్నారు. విద్యుత్ బిల్లులు కూడా అధికంగా రావడంతో పాటు అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నామన్నారు. వెంటనే తమ కాలనీలో ఈ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎస్‌కె.గౌసియా, తోట దేవి, పి.విజయ, అల్లక కుమారి, నాగమణి పాల్గొన్నారు.

ఆలయంలో విశేష పూజలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక గోపాల్ నగర్ రామరాజు గార్డెన్లో నిర్మించిన ధనలక్ష్మి, కళ్యాణ లక్ష్మి అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. వందల మంది భక్తులతో చండీహోమం నిర్వహించారు. కళాకారులు బాల బాలికలతో నిర్వహించిన కోలాటం యాత్రికులను ఆకట్టుకుంది. చింతా బుల్లియ్య కుమారులు వెంకటగణేష్, శివ కుటుంబ సభ్యులు కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణ

ప్రజాశక్తి - యంత్రాంగం

పెద్దాపురం మండలంలో అంగన్‌వాడీలకు నిర్వహించిన జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు మంగళవారంతో ముగిశాయి. స్థానిక సాగర్ మున్సిపల్ హైస్కూల్లో జరిగిన ఈ కార్యక్రమంలో సిడిపిఒ జి.ఉష, ఎంఇఒ కెఆర్‌కె.చౌదరి, మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, ఎంపిడిఒ డి.శ్రీలలిత పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న అంగన్‌వాడీలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌పిలు ఆర్.అనిల్‌కుమార్, వి.శివశంకర్, సిఆర్‌ఎం టి.సువర్ణరత్నం, సూపర్‌వైజర్లు కె.చంద్రకళ, ఎన్.ఉమాదేవి, టివి.రమణమ్మ, సిహెచ్.వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **గొల్లప్రోలు** మండలం చేబ్రోలు జడ్‌పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శిక్షణా తరగతులు ముగిశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి చామంతి నాగేశ్వరావు, ఎంఇఒ-2 వెంకటశివప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సూర్యప్రకాష్, సిఆర్‌ఎంటిలు ఆకుల రామకృష్ణ, జి.నాగేశ్వరరావు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, మండలంలోని ఉండూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీలకు నిర్వహించిన శిక్షణా తరగతులు ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య పాల్గొని శిక్షణలో అంగన్‌వాడీల అనుభవాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మంగ, సత్తార్ బీబీ, నిర్మల కుమారి, వీరలక్ష్మి, సిఆర్‌పిలు పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అంగన్‌వాడీలకు సర్టిఫికెట్లు అందజేశారు. **రౌతులపూడి** స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీలకు నిర్వహించిన జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ముగిసింది. ముగింపు క్యార్యక్రమంలో ఎంఇఒ అడిగర్ల శ్రీనివాస్ పాల్గొని పిల్లల చదువుల బోధనకు అవసరమైన అంశాలను వివరించారు.

సామర్లకోటలో జరిగిన ముగింపు కార్యక్రమంలో అంగన్‌వాడీలు

గొల్లప్రోలులో ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

మెరుగైన సదుపాయాలు కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

సాంఘిక సంక్షేమ, ఇతర వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాంఘిక సంక్షేమ, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నగరంలోని జగన్నాథపురం చర్చ స్క్వేర్ వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల కళాశాల వసతి గృహం, అన్నవరం సత్యనారాయణ డిగ్రీ కళాశాలలోని బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వసతి గృహంలోని తాగు నీరు, భోజనం, ఇతర వసతి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల్లోని సదుపాయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. బాలికల వసతి గృహానికి సంబంధించి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జ్ డిడి జి.శ్రీనివాసరావు, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇఇ వెంకటరాజు, అన్నవరం సత్యనారాయణ డిగ్రీ కళాశాల సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వసతి గృహాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం డివిజన్ పరిధిలో గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి ఎన్నికల సామాగ్రి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్‌డిఒ శ్రీరమణి, ఇన్‌ఛార్జ్ రెవెన్యూ డివిజనల్ అధికారి, సహాయ కలెక్టర్ హెచ్‌ఎస్.భవాన తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ ఉదయం 8 గంటల నుంచి డివిజన్ పరిధిలోని 31 పోలింగ్ కేంద్రాలకు ఈ సామగ్రి పంపిణీ జరుగుతుందన్నారు. ఈ 31 పోలింగ్ కేంద్రాలకు 7 రూట్లు ఏర్పాటు చేశామన్నారు. రూట్ -1లో జగ్గంపేట, గండేపల్లి మండలాల పోలింగ్ కేంద్రాలు, రూట్- 2లో ఏలేశ్వరం మండల పోలింగ్ కేంద్రాలు, రూట్ -3లో కిర్లంపూడి, ప్రత్తిపాడు మండలాల పోలింగ్ కేంద్రాలు, రూట్ -4లో శంఖవరం, రౌతులపూడి మండలాల పోలింగ్ కేంద్రాలు, రూట్ -5లో తుని మండల పోలింగ్ కేంద్రాలు , రూట్- 6లో తొండంగి, కోటనందూరు మండలాల పోలింగ్ కేంద్రాలు, రూట్- 7లో పెద్దాపురం మండల పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

ఎన్నికల సామాగ్రిని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ శ్రీరమణి

ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

ప్రజాశక్తి - కాకినాడ

తూర్పు - పశ్చిమ గోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని డిఆర్‌ఒ జె.వెంకటరావు సూచించారు. మంగళవారం స్థానిక మెక్లారిన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీని ఆయన పరిశీలించారు. కాకినాడ డివిజన్ పరిధిలో 67 పోలింగు కేంద్రాలు ఉన్నాయని, ఈనెల 27న జరిగే పోలింగ్‌కు సంబంధించి మెటీరియల్‌ను పంపిణీ చేసేందుకు అవసరమైన కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎస్. మల్లిబాబు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రి పంపిణీని పరిశీలిస్తున్న డిఆర్‌ఒ

'చలో కలెక్టరేట్' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మున్సిపల్ పారిశుధ్య కార్మికులపై రాజకీయ వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేస్తూ మార్చి 3న జరిగే చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దుపరిస్తే మున్సిపల్ శాఖకి ఆ బాధ్యతలు అప్పగించాలని, కనీస వేతనలు రూ.35 వేలు చెల్లించాలని, మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాలు చెల్లింపు, పనులు అప్పగింత నిర్వహణ, సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలని, ప్రయివేట్ కంపెనీ ఏజెన్సీలకు అప్పగించొద్దని మధు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పెదిరెడ్ల సత్యనారాయణ, మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న జనసేన నాయకులు, కార్యకర్తలు

డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక పాత పోలీస్‌స్టేషన్ ఆవరణలో జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీను, సూరపరెడ్డి నరేష్, మాదరపు వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వికలాంగుల సర్టిఫికెట్ల పరిశీలనా శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో సర్టిఫికెట్లను పరిశీలించేందుకు స్థానిక వైద్య సిబ్బందిని కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన సిబ్బందిని నియమించారు. ఈ శిబిరంలో వికలాంగుల వైకల్యం స్థాయిని ప్రత్యక్ష పరిశీలన ద్వారా నమోదు చేశారు. రోజుకు 50 మంది సర్టిఫికెట్లు మాత్రమే పరిశీలన చేసి నమోదు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పట్టభద్రులను ఓట్లు అడుగుతున్న ప్రజాసంఘాల నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థి రాఘవులుకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి డివి.రాఘవులుకు మద్దతుగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు, ఉద్యోగ ఉపాధ్యాయ, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దిడ్ల వీర రాఘవులుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంఘాల కార్యకర్తలు మెయిన్‌రోడ్డు, పలు కాలనీలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కలిసి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్, గరగపాటి పెంటయ్య, దారపురెడ్డి సత్యనారాయణ, డి.కృష్ణ, మరిడియ్య, జగదీష్, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల ప్రచార ఘట్టం మంగళవారం సాయంత్రంతో ముగిసింది. గత 20 రోజులుగా పిడిఎఫ్ అభ్యర్థి డివి.రాఘవులును గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అలాగే కూటమి అభ్యర్థి పక్షాన కూటమి పార్టీల నాయకులు ప్రచారం చేపట్టారు.

శివరాత్రి ఉత్సవాలకు సన్నద్ధం

మహాశివరాత్రి ఉత్సవాలకు పలు దేవాలయాలను నిర్వాహకులు సన్నద్ధం చేశారు. ఆయా దేవాలయాలకు వచ్చే యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ప్రజాశక్తి - కాజులూరు, పెదపూడి

స్థానికంగా ఉన్న అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గొల్లపాలెం పోలీసులు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. మంగళవారం ఆలయం వద్ద తీసుకోవాల్సిన భద్రతా చర్యలను సిఐ డిఎస్.కృష్ణచైతన్య సమీక్షించారు. ఆలయం వద్ద ఎటువంటి భద్రత లోపాలు లేకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన మీడియా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మోహన్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పెదపూడి మండలంలోని జి.మామిడాడ శివారున ఉన్న మాణిక్యాంబ భీమేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. ముఖద్వారం నుంచి ఆలయం వదరకూ విద్యుత్ దీపాలతో అలంకరించారు. కోటి దీపారాధన కోసం ఐదంతస్తుల కట్టడాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామి వారి మరియు శ్రీ సీతారామస్వామి దేవస్థానం
కోటిలింగాలపేట, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.
స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవములు
ది. 23-02-2025 ఆదివారం నుండి
ది.27-02-2025 గురువారం వరకు
కళ్యాణ మహోత్సవము ది.23-02-2025 ఆదివారం రాత్రి గం.8-01ని॥లకు
మహాశివరాత్రి ది. 26-02-2025
రథోత్సవం ది. 26-02-2025 మధ్యాహ్నం గం.2-35ని॥లకు
శ్రీ పుష్పోత్సవము ది. 27-02-2025 రాత్రి 7.30 ని॥ల నుండి
శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో జరుగుచున్న పూజా కార్యక్రమాలు
* ప్రతీ సోమవారం సాయంకాలం ప్రదోషకాల సమయంలో స్వామి వారికి పంచామృత అభిషేకములు జరుగును. టిక్కెట్ వెల రూ.100/-లు
* ప్రతీ అమావాస్య తిథి నాడు ఉదయం 7 గం॥లకు కాలభైరవస్వామికి అఘోర పాశుపత అభిషేకం, అఘోర పాశుపత హోమం జరుగుచున్నవి.
* ప్రతీనెలా బహుళ అష్టమి రోజు ఉదయం 8 గం॥లకు శ్రీ కాలభైరవస్వామికి అభిషేకం జరుగును.
* ప్రతీనెలా శుద్ధ ఏకాదశి రోజు శ్రీ కోటిలింగేశ్వర స్వామికి అభిషేకం జరుగుచున్నవి.
* ప్రతీ సంవత్సర వచ్చు మహాశివరాత్రి రోజు రాత్రి 12గం॥లకు లింగోద్భవ కాల సమయంలో శ్రీ కోటిలింగేశ్వర స్వామి వార్కి ప్రత్యేక అభిషేకములు జరుగుచున్నవి. టిక్కెట్ వెల రూ. 200/-లు
* ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి రాత్రి 12గం॥లకు లింగోద్భవ కాలంలో అఘోరపాశుపత హోమం, అభిషేకం, అన్నంతో అభిషేకం జరుగుచున్నవి.
కావున భక్తులు యావన్మంది శ్రీ స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించవలసినదిగా కోరుచున్నాము.
గమనిక:- శ్రీ స్వామి వారి ఆలయంలో అర్చకులు, పురోహితులు ద్వారా జరిపించుకొను పూజా కార్యక్రమములకు కూడా దేవస్థానం కౌంటర్ నందు సొమ్ము చెల్లించి టిక్కెట్లు పొందవలెను. టిక్కెట్టు లేని పూజా కార్యక్రమములు జరుగలేనట్లుగా భావించవలెను.
ఇట్లు
శ్రీ స్వామివారి సేవలో
కార్యనిర్వాహణాధికారిణి,
ఆలయ అర్చకులు మరియు సిబ్బంది

పురపాలక సంఘ కార్యాలయము, పిఠాపురం

ఆర్.ఓ.సి. 474/2024-ఏ1 తేది: 25-02-2025

2025-2026 జనరల్ మార్కెట్ - రోడ్డు మార్జిన్‌లు, పశువుల వారపు సంత, మేకల కబేళాలలో ఆశీలు వసూలుకు బహిరంగ వేలం నోటీసు

పిఠాపురం పురపాలక సంఘమునకు చెందిన 1) జనరల్ మార్కెట్ - రోడ్ మార్జిన్లు 2) పశువుల వారపు సంత, 3) కబేళా యందు మేకలు, గొర్రెలు, ఎద్దు, దున్న వధశాలలో రుసుములు వసూలు చేసుకునే హక్కునకు తేదీ 05-03-2025 బుధవారం ఉదయం గం॥ 11.00 లకు మునిసిపల్ కార్యాలయములో కమిషనరు వారిచే గాని, వారి అనుమతి పొందిన అధికారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును.

బహిరంగ వేలములో పాల్గొనే వారు గెజిట్ నోటిఫికేషన్ నెం. 9/2025, తేది. 06-02-2025 నందలి నియమ నిబంధనలకు లోబడి బహిరంగ వేలం నందు పాల్గొనవలెను. లీజు షరతులకు లోబడి ఈ క్రింది తెలిపిన ధరావత్తు సొమ్ము చెల్లించి ఇందులో ఉదహరించిన సాల్వెన్సీ సర్టిఫికెట్ (2025 సంవత్సరములో ఇవ్వబడినది) ఆస్తి దస్తావేజు నకళ్ళు ఎంకంబరెన్సు సర్టిఫికెట్ దాఖలు చేసి (E.C 2025 సంవత్సరములో ఇవ్వబడినది) బహిరంగ వేలములో పాల్గొనవలెను మరియు ధరావత్తును కేవలం నగదు రూపంలో మాత్రమే చెల్లించవలయును.

వ. నెం.	వేలము వివరములు	చెల్లించవలసిన ప్రాథమిక ధరావత్తు	సాల్వెన్సీ విలువ మునిసిపాలిటీ ద్వారా గాని లేదా తహశీల్దారు వారిచే సమర్పించవలసిన విలువ
1	జనరల్ మార్కెట్ (కూరగాయలు, చేపల మార్కెట్, వారపు సంత, రోడ్డు మార్జినులలో రుసుములు వసూలు చేసుకొనే హక్కు)	రూ. 3,10,000/-	రూ. 3,00,000/-
2	పశువుల వారపు సంత, (పశువుల సంత మరియు ర్యాంపు (దిమ్మ) పైన, పశువుల సంతలో పేడ పోగుచేసుకొనే హక్కు మరియు సంత దుకాణాలపైన రుసుములు వసూలు చేసుకొనే హక్కు)	రూ. 1,10,000/-	రూ. 3,00,000/-
3	కబేళాలో కోళ్ళు, మేకలు, గొర్రెలు, ఎద్దు, దున్న వధశాలలో రుసుములు వసూలు చేసుకొనే హక్కు	రూ. 35,000/-	రూ. 1,00,000/-

సం/- **నామ కనకారావు**
కమిషనరు, పిఠాపురం పురపాలక సంఘం

యానాం వార్తలు

విజేతలను అభినందిస్తున్న మల్లాడి కృష్ణారావు

యానాం యువకుల ప్రతిభ

ప్రజాశక్తి - యానాం

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలో నిర్వహించిన అంతరాష్ట్ర యువ సమ్మేళనంలో యానాం యువకులు తమ ప్రతిభను చాటుకున్నారు. యానాం నుంచి సమ్మేళనంలో పాల్గొన్న మన్నే కిరణ్‌కుమార్, లంక వినయ్, దండకడియాల ప్రశాంత్, దూడల సతీష్, పెద్దిమేని ప్రసాద్ మంగళవారం పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, యువజన అధికారి తిర్రి గోపిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజేతలను వారు అభినందించారు.

చెత్త వేస్తే ఊరుకోం...

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాల, యుకెవి నగర్, భీమ్ నగర్ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న డంపింగ్ యార్డ్‌లో చెత్త వేస్తే ఊరుకోబోమని మంగళవారం స్థానికులు ఆందోళనకు దిగారు. పాతికేళ్లుగా ఆ డంపింగ్ యార్డ్ వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు.స్థానిక ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌కి ఫిర్యాదు చేయగా డంపింగ్ యార్డ్‌లో చెత్త వేయకూడదని హెచ్‌ఆర్ సంస్థ హెచ్చరించడంతో చెత్త వేయడం లేదని అన్నారు. డంపింగ్ యార్డ్ వద్దకు స్థానిక ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్‌ఎఒ మునిస్వామి చేరుకుని తఆందోళనకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ అశోక్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేనిచోట డంపింగ్ యార్డ్ పెట్టాలని, ప్రభుత్వానికి సూచించిన పట్టించుకోలేదని అన్నారు. ఇకపై ఇంటింటికి వెళ్లి సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్‌లో వేయకూడదని ఆర్‌ఎఒ మునిస్వామికి సూచించారు. ఉన్న చెత్తను కూడా రీసైక్లింగ్ చేసే విధంగా వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని కోరతానని తెలిపారు. త్వరలో కొన్ని ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

NAME CHANGED

I,UPENDER REDDY KALLEM S/O Sudarshan Reddy Kallem ,D.No.3-101,NH-16,ISTS Womens Engineering College,Rajanagaram Mandal,East Godavari Dist-Andhra Pradesh-533294.I have changed my name from KALLEAM UPENDAR REDDY (Old name) to UPENDER REDDY KALLEM (New Name) hence forth iam being called UPENDER REDDY KALLEM S/O Sudarshan Reddy Kallem, for all purposes.

CHANGE OF NAME

I, MOHAMMAD REHANA, W/o Mohammad Yeesu, and Residing at 7-3-33/3, Big Maseed Street, Nidadavole, E.G.Dist., I have Changed my name from MOHAMMED REHANA (OLD NAME) to MOHAMMAD REHANA (NEW NAME). Henceforth I am being called as MOHAMMAD REHANA for all purposes.

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ. 1272/2017, ఐ.ఎ. 920/2008
ఓ.యస్. 202/2003

Between:
1. శ్రీమతి సత్తి బుల్లి వీరమ్మ (డైడ్)
2. శ్రీ సత్తి శ్రీనివాసరెడ్డి
3. శ్రీమతి కొవ్వూరి భద్రమ్మ (డైడ్)

-పిటీషనర్లు/ వాదులు

మరియు

1. శ్రీ గుడిమెట్ల కామిరెడ్డి (డైడ్)
2. శ్రీ గుడిమెట్ల వెంకటరెడ్డి
5. కుమారి గుడిమెట్ల రేవతి & ఇతరులు

-రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

టు: 5వ రెస్పాండెంటు: కుమారి గుడిమెట్ల రేవతి, తండ్రి: కామిరెడ్డి, నివాసం: కృష్ణంపాలెం గ్రామం, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు ఐ.ఎ. పిటీషన్‌లో 5వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా వాయిదా తెలియజేయడమైనది. కావున **ది. 03-03-2025వ తేదీ ఉదయం గం॥ 10.00 లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 03-03-2025

శ్రీ నీరుకొండ సూర్యనారాయణ
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:21-02-2025 సెల్:9440380773

In the Court of the II Additional Senior Civil Judge, Kakinada
E.P. No. 23/2024 in O.S. No. 30/2018

Between:
Sathi Ganapathi Reddy ...DHr/ Plaintiff
AND
Konna Surya Kumari ...JDr/ Defendant

To:
J.Dr: Konna Surya Kumari, W/o. K.Srinivas, Hindu, aged 31 years, Occ: Business, Siranya Residency, D.No. 7-285, Anand Gas Agency Gowdan (Bharat Gas), Maruthi Nagar, Thimmapuram, Kakinada Rural Mandal, Kakinada, E.G.Dist.,

పై నెంబరు అమలు గ్రంథములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 10-03-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మేడపాటి రామారెడ్డి
అడ్వకేట్, డోరు నెం. 23-7-7/1
దుగ్గిరాల వారి వీధి, కాకినాడ
సెల్: 90594 29999

II ADDL. SENIOR CIVIL JUDGE COURT, KAKINADA.
E.A.NO. 26/2024 IN E.P.NO. 57/2014 IN O.S.NO. 434/1993

Petitioners/DHR's:-
MULASA SATYANARAYANA (Died) & Ohters
and
Respondents/JDR's:
M/s. Kathika Nageswararao & Others. (KNR & Others) Firm Rep. by its Managing Director Kathika Nageswararao and Others.
7th Respondent:- Kathika Nageswararao, S/o. Subbarao, D.No. 57-3-40, Yesuvari Street, Jagannaickpur, Kakinada.

పై నెంబరు అమలు గ్రంథములో 7వ JDr అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారాను,పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 13-03-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజున **ఉదయం గం. 10.30 ని.ల.కు** మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ వాదన తెలియపర్చుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

BINDU SREE VEMURI
MVJR ASSOCIATES, Advocates
Flat No. B-1, Pydah Heights - II, Ungaralavari Street, Salipeta, Kakinada. Cell: 9491624206
Kakinada. Dt.24-02-2025

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. No. 17/2025
E.P. No. 13/2024
O.S. No. 45/2009

Between:
Kondeti Nagaratnam & Others ...Petitioners/ DHr's
AND
Raparthi Govindarajulu & Others ...Respondents/ JDr's

R-13: Kondeti Satyavathi, W/o. Venkata Rao, age 56 years, House wife, Komaragiri Village, U.Kothapalli Mandal, E.G.Dist., Presently Kakinada District, A.P.

R-19: Jagu Naga Lakshmi, W/o. Subba Rao, age 48 years, House wife, Tallarevu Village, Tallarevu, Jaggampeta, Jaggampeta Mandal, Kakinada District, A.P.

R-20: Kosireddi Veerraju, S/o. Ganga Raju, age 50 years, Cultivation, Gollaprolu Village, Gollaprolu Mandal, Kakinada District, A.P.

పై నెంబరు దావాలో పై నెంబరు E.P. లో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైన ఉదహరించిన R13, R19, R20 లకు ఆర్డరు 21, Rule 22 C.P.C. ప్రకారం నోటీసులు ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపిననూ మీరు బుద్ధిపూర్వకముగా తీసుకొనడం లేదు. కావున పై నెంబరు E.A. లో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైన ఉదహరించిన R13, R19, R20 JDr's కు హాజరు నిమిత్తం పై కోర్టులో మీకు వాయిదా ది. 04-3-2025న వేసినారు. కావున పైన ఉదహరించిన R13, R19, R20 JDr కు పై కోర్టులో పై E.A. లో హాజరై **ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వాయిదా అయిన **ది. 04-3-2025న** హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల చెప్పుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు పై శ్రీ కోర్టు వారు తదుపరి చర్య తీసుకొనబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా: 04-3-2025

ఎ.వి.రామారావు, అడ్వకేట్
పిఠాపురం అడ్వకేట్ టు పిటీషనర్లు/ DHr's
24-2-2025 పిఠాపురం, కాకినాడ జిల్లా